# పతివ్రత నీడ

## సి. ఆనందారామం


ఇంటిముందు స్కూటరాగిన చప్పుడు, ఆ చప్పుడు వినగానే ఎప్పటిలా గేటు దగ్గరికి రాబోయిన సుకన్య అక్కడే ఆగిపోయింది. రిఫ్లెక్స్ ఏక్షన్! అలాంటి స్కూటర్ చప్పుడు వినగానే, ఇన్నిసార్లయినా, గేటు దగ్గిరకు వెళ్ళాలనుకుంటుంది పిచ్చి మనసు- నిరాశతో కూచుండి పోయిన సుకన్య అడుగుల చప్పుడుకు తలెత్తింది. కరుణ్! తనపంచ ప్రాణాలు అయిన కరుణ్! ఇన్నేళ్ళుగా తను ఎవరికోసం బతుకుతోందో ఆ కరుణ్! వచ్చాడు.

"బాబూ!" ఎదురుగా వెళ్ళి రెండు చేతులూ పట్టుకుంది. కొన్ని నెలలుగా సల సల మరుగుతోన్న మెదడు చల్లబడింది. ఎండి బీటలు పోయినట్లున్న మనసు మీద చల్లని పన్నీటి జల్లు కురిసింది. నిర్వికారంగా చూడటానికి అలవాటు పడ్డ కళ్ళనిండా ఆనంద బాష్పాలు. శరీరం ఆపాదమస్తకమూ సంభ్రమంతో చలించి పోతోంది.

"బాబూ! వచ్చావా?" మళ్ళా అంది. అంతకంటే తనకింకేమీ రానట్లు! వాటిలో ప్రతిఫలిస్తూ. మనసు ద్రవించి పొంగిన సానుభూతి.

"నన్ను లోపలికి రానీయవా?" అడిగాడు. చిరునవ్వుతో!

"రా! రా! కూచో! దిండు! కుర్చీలో



దుమ్ముందేమో, దులుపుతాను. ఈ వ
ఏం చూసుకోవటం లేదు-"

ఏం ఫర్వాలేదు- కొంపదీసి నీ కొంగ దుమ్ము దులుపుతావు గదా! నేనుకూర్చుం గాని, త్వరగా భోజనం వడ్డించు- కలిసి తిందామని, తినకుండా వచ్చాను"

"ఇప్పుడు నిమిషంలో వడ్డిస్తానుండు వంటగదిలోకి వెళ్ళబోయి ఆగిపోయింది

"అదేమిటమ్మా! అప్పుడే తినేశా ఇంకా తొమ్మిది కాలేదు-"

"తినలేదు- కానీ, నేను తినేతిండి కెలా పెట్టనూ!"

"అదేమిటి? ఇన్నాళ్ళు నువ్వుతినే తిం రాక వేరేం తిన్నానూ?"

అతడు వంటింట్లోకెళ్ళి చూశాడు-అక డున్న రెండుమూడు స్టీలు గిన్నెలూ తళత మెరుస్తున్నాయి, ఖాళీగా- వంటవండిన జా లేదు.

"ఇవాళ నువ్వు ఉపవాసమా అమ వంట చెయ్యలేదా?"

"కాదుబాబూ? ఉపవాసాలు అవీ మ కాను, ఎందుకో వంట చేసుకోవాలనిపి లేదు... ఒక్కదాన్ని ఏం తింటే ఏ బ్రెడ్ తెప్పించుకున్నాను- పాల ముంచుకు తినేస్తే నా పొట్టకి చాలు! ... అదే, నీకెలా పెట్టనూ?"

రాకరాక వచ్చిన బిడ్డకి కనీసం భోజన మైనా పెట్టలేక పోయాననే బాధ, ఆ ... విందా—

"ఒక గంట ఉండ గలవా? వండేస్తా ను, త్వరగా—"

భరించ లేకపోతున్నాడు కరుణ్. దాదాపు ఏడాది కింద తమ ఇంట్లో డై నింగ్ టేబుల్ ఎంత నిండుగా ఉండేది? రెండు కూరలు- రెండు పచ్చళ్ళు- రకరకాల ఊరగాయలు తప్పని సరిగా ఒకటో ఒక స్వీట్, సీజన్‌ని బట్టి పళ్ళు, తల్లి చేతి వంట ఎంత రుచిగా ఉండేది. ఆ రుచికి ఒక ముద్ద ఎక్కువ తిని లావయిపోతున్నా వని ఫ్రెండ్స్ ఏడిపించేవారు. అలాంటిది?—

ం ం ం ం

ఇంట్లో మొదటి నుంచీ తండ్రి దగ్గర కంటే, తల్లి దగ్గర చనువు ఎక్కువ కరుణ్‌కి! తండ్రి బిజినెస్ లైన్‌గా ముక్త సరిగా మాట్లాడేవాడు. ఇంట్లోకంటే బయటే ఎక్కువ ఉండేవాడు- తల్లిమాత్రం తన జీవితమంతా కరుణ్ కోసమే అన్నట్లుండేది అప్పుడప్పుడు తండ్రితో కలిసి తల్లి కూడా పార్టీలకి వెళ్ళేది- ఆ రోజుల్లో మాత్రం కరుణ్‌కి నరకం కనిపించినట్లు ఉండేది. వంటవాడు చేసినవి ఏవీ తినేవాడు కాదు. తల్లి ఎంతరాత్రి తిరిగి వచ్చినా, తన దగ్గిర వచ్చి కూచోకుండా పడుకొనేది కాదు- ... అలిగినట్టు తల్లికి తెలియ పరచి, తల్లి బతి మాలి బుజ్జగిస్తూ తినిపించిన స్వీట్ తిని పడుకొనేవాడు. ఎంత పెద్దయినా ఈ అల వాటు పోలేదు. చదువులో యం. బి. ఏ. వరకూ వచ్చిన. తల్లి పక్కన కూచోక పోతే, పరీక్షలకు చదవాలనిపించేది కాదు.

ఉద్యోగంలో స్థిర పడ్డాక తల్లి అంది.

"కరుణ్! నువ్వు ఏ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలను కుంటే. ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవచ్చు. నా అభ్యంతరం ఏం ఉండదు, మీ నాన్నగారిని ఒప్పించే బాధ్యత నాది?"


కరుణ్ చంటి పిల్లాడిలా తల్లివళ్ళో తల పెట్టుకుని "అదేం కుదరదు- నాకాబోయే భార్యని నువ్వు చూడవలసిందే! ఒకవేళ ఆ అమ్మాయి కాకపోతే, నిన్నే అంటాను-" అన్నాడు గారాలుపోతూ-


అయితే, నువ్వెవరినీ ప్రేమించలేదా?"

"లేదు. నువ్వు తప్ప నాకు లోకమేమీ తెలీదు."

"ఏడిశావ్!" ముద్దుగా తల నిమిరింది. రూపమూ, చదువు, వినయమూ ఉన్న అమ్మాయిని కోడలిగా ఎంచుకుంది. వాళ్ళు డబ్బున్నవాళ్ళు కాదు- కట్నాలకు ఆశపడ లేదు సుకన్య.

"యం.బి.ఏ పాస్ అయిన కుర్రాడికి కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుంటుం న్నారా?" అని కొందరు నివ్వెరపోతే, నవ్వేసింది.






"అంత కట్నం లేకుంటే ఎందుకు చేసుకుంటాడు? అబ్బాయికేమైనా లోపమేమో" అని కొందరు అటు వాళ్ళే అంటే, ఏమి కర్మ! మా అబ్బాయి సుఖమే నాకు ప్రధానం కనుక డబ్బుకంటె. వ్యక్తికి ప్రాధాన్యమిచ్చాను. మీకు అనుమానాలుంటే, మా సంబంధం మానుకోండి?" అని ఖచ్చితంగా చెప్పింది.

కరుణ్ కి సుకన్య ఎంపిక చేసిన అమ్మాయితోనే పెళ్ళి జరిగింది ఘనంగా. నెలరోజులు అందరూ ఎంతో ఆనందంగా ఉన్నారు. తర్వాత ఒకరోజు కరుణ్ ఇంటికి వచ్చేసరికి తల్లి ఇంట్లో లేదు. ఎంత రాత్రైనా రాలేదు. తండ్రి కోపంతో దూందాం చేసు తోంటే, అప్పటికి తల్లి ఇంట్లోంచి వెళ్ళిపోయిందన్న విషయం అర్థమయి కరుణ్ గుండెల్లో రాయిపడింది- "అమ్మని ఏమైనా అన్నావా? పుట్టినే ఇంట్లోంచి ఎందుకు వెళ్ళిపోతుంది? అని భార్యమీద విరుచుకు పడ్డాడు. "అయ్యో! ఆవిడని నేనేమి అంటానూ? నాకేం తెలీదు. నా గదిలో నేనున్నాను. ఏం జరిగిందో కూడా నాకు తెలీదు-" అని గోల పెట్టింది, ఆ పిల్ల. ఆ రోజునుంచీ తల్లికోసం వెతుకుతూనే ఉన్నాడు. జాడ తెలియలేదు. మనసులో గాయం కొన్నాళ్ళ కాలం కొద్దికొద్దిగా మాన్పుతుండగా, ఆఫీసులో కొలీగ్ కాస్త వెటకారంగా అన్నాడు.

"మీ అమ్మగారికి ఈ వయసులో స్వాతంత్ర్యం కావలసి వచ్చిందేమిటండీ" ఉలికి పడ్డాడు.

"అమ్మా!.... అమ్మ మీకు కనిపించిందా?"

"అదేమిటి? ఆవిడెక్కడున్నారో మీకు తెలీదూ?" అడ్డంగా ఊపాడు తల-

"అయితే, ఇంట్లో ఎవరికి చెప్పకుండా లేచిపోయారా?" ఛెళ్ళున తగిలింది- ఎదుటి వ్యక్తిని పీక పిసికి చంపాలనిపించింది-

"లేచి పోలేదు..." రోషంతో అనబోయాడు- రుద్ధమయింది గొంతు.

"అయామ్ సారీ! మీ ఇంటి విషయాలు నాకు తెలీవు-"

ఇంక వెటకారం పోలేదు అతని గొంతులో!

"ఎక్కడుంది అమ్మా?"

అతడు అడ్రసు చెప్పాడు. మరో ప్రశ్న "ఒంటరిగానే ఉందా?" అనేది- పెదవుల చివరి వరకూ వచ్చి వెనక్కి వెళ్ళిపోయింది. అడగలేక పోయాడు. ఇంటికి వచ్చిన దగ్గర్నుంచీ తల్లి ఆలోచనలే! అప్పటికప్పుడు పరిగెత్తి తల్లిని కలుసుకోవాలని ఆరాటపడే మనసుకి కళ్ళెం వేసింది, ఒకే ఒక ఆలోచన- తల్లి ఒకవేళ మరొకరితో ఉంటే? చూసి భరించగలడా? ఆ ఆలోచన మనసుని మరిగించ సాగింది. వెంటనే కోపంగా ఉత్తరం రాశాడు, తల్లికి-

"అమ్మా!

ఇన్నేళ్ళకి నీకు మరొకరితో సుఖంగా స్వేచ్ఛగా ఉండాలని కోరిక కలిగిందన్న మాట! మా అందరికంటే, నాకంటే, వాడెవడో, నీకు ఎక్కువయ్యాడన్నమాట! పోనీలే సుఖంగా ఉండు. ఎప్పుడైనా నేను గుర్తొస్తానా, పూర్తిగా మరిచిపోతావా? మరచిపోతేనే మంచిదిలే!

నీ

కరుణ్ ..."

ఈ ఉత్తరానికి ఒక వారం ఆలస్యంగా సమాధానం వచ్చింది, సుకన్య దగ్గర్నుంచి..

o o

"కరుణ్!

అసలు నీకి ఉత్తరం రాయకూడదనుకున్నాను కాని. నీ ఉత్తరం చదివితే, నువ్వు చాలా పెద్దవాడివయిపోయావనిపించింది- అంచేత- నేను జీవితంలో ఏనాటికి బయట పెట్టదలచుకోని విషయాలన్నింటితో నూ ఉత్తరం రాస్తున్నాను- చదివి ఈ వయసులో నయినా, ఎందుకు బయటకు వచ్చానో, అది న్యాయమో, అన్యాయమో, నువ్వే నిర్ణయించుకో!


నాకు బాగా ఊహతెలిసే టప్పటికే నాచుట్టూ డాన్సులూ, పాటలూ, ఈలలు, గోల! ఈ ప్రపంచంలోనే పెరిగాను- అప్పుడప్పుడు లీలగా ఫ్రాక్ లో ఒక రెండు జడల మ్మాయి. ఆ అమ్మాయిని ముద్దుచేస్తే అన్నం తినిపించే అమ్మ గుర్తొచ్చేవారు. జ్ఞాపకాలు చాలా మసకబారి ఉండేవి- ఏది నిజమో, కేవలం నీ ఊహ ఏర్పరచుకోలేనంత కలగలిపి ఉండేది- ఆ ఇంటికి ఎప్పుడూ మొగ వాళ్ళు రావటం, ఆడవాళ్ళు వాళ్ళ ల్లోకి వెళ్ళడం- ఆడవాళ్ళు తమలోతాము పచ్చిగా మాట్లాడుకుంటూ అశోకులే వేసుకుని నవ్వుకోవటం- ఈ వాతావరణం నాకు బాగా అలవాటైపోయింది- ఎవరో మహానుభావుడికి పదమూడేళ్ళ కన్నెపిల్ల కావాలనిపించి, నా మీద పడింది కన్ను- ఆరోజు నన్నుగదిలోకి పంపింది అమ్మ- అమ్మ అంటే తల్లి కాదు. మాకందరికి నాయకురాలు- ఆరోజు నేను బాధపడ్డాను. కేవలం శారీరకంగా! అంతే! ఆ జీవితానికి అలవాటు పడ్డాను. ఆలోచనలే ముంటాయి గనుక! అలాంటి మా మధ్యకి కొత్తగా ఒక అమ్మాయి వచ్చింది. ఆ అమ్మాయి ఎవరు లేకుండాచూసి తనలోతను కుమిలిపోయేది- అందరిలో చిన్నదానినని తన బాధ నాకు చెప్పుకొనేది.... ఒకఫోటో చూపించేది ముద్దుల మూటగట్టే మూడేళ్ళ పసిపాప-

"ఫోటోలో కంటే ముద్దుగా ఉంటుంది చిన్ని- మాటలన్నీ వచ్చేసాయి. "అమ్మా! ఆచ్ పోదాం!" "బువ్వ తింతా!" ఇలా మాట్లాడేసేది మధ్య మధ్యదాని "గ్రీన్అండ్ లాటిన్," అంటే ఎవరికీ అర్థం కాకుండా ఏదేదో గడ గడ మాట్లాడేస్తుంది- మాఇంట్లో ఉయ్యాలలేదు- నేను చేతుల్లో పడుకోబెట్టుకొని అటు ఇటు ఊపేదాన్ని- అలా ఊపడం అంటే దానికెంతో యిష్టం- నేను ఎత్తుకుంటే గాని ఒక్క ముద్ద అయినా, అన్నం తినదు...."

ఇలా అస్తమానం తన కూతురి కబుర్లు చెప్పేది. విని విని నా మనసులో వ్యక్తావ్యక్తంగా ఒక పసిబిడ్డరూపు కట్టింది.

"మరి కూతుర్ని వదిలి ఎందుకొచ్చేసారు?" అని అడిగాను- భోరున ఏడ్చింది..

"ఆ మొగుడు మహానుభావుడు




ఎలాగో అలా ఇంట్లో పడుండనిస్తే చ
నట్టు పతివ్రతలా బతుకవెళ్ళేసేదానిని- కా
చచ్చినోడు ఎవతినో తెచ్చుకుని, న న
ఇంట్లోంచి తరిమాడు- ఎలాగో బిడ్డనెత్తుకు
బయటపడ్డాను- చంపుతాడని భయమేసిం -
బిడ్డని అమ్మ దగ్గరుంచి ఇక్కడికొచ్చేసా
దానికోసమే? ఎలాగయినా పాడుమొగో
బతకనివ్వరు- నేనే సొతంత్రంగా సం
దించుకొంటే. పోలా? అందుకేవచ్చేసా -
నా బిడ్డకోసమే! పెరిగి పెద్దయ్యాక న
అసహ్యించుకొంటుందేమో? అసహ్యిం
కోపీ! అది సుఖంగా ఉంటే, చాలు!"

నామనసంతా కలిచినట్టయింది- అని టి కంటె "చచ్చినట్టు పతివ్రతలా బతికి దానిని" అనేమాటలు నాకానాడు సరిగా అర్థంకాలేదు,కానీ, అదేదో చాలా విచిత్రమయిన బాధాకరమయిన మాటలాలోచించి ది నాస్నేహితురాలు ఆమాట అంటున్నధోరణి బట్టి! ఆ అమ్మాయి మాటలు విని ని కాబోలు, నా మనసులో ఒక పసిపాపని తు ళ్లోకి తీసుకోవాలనే కోరిక అతి గాఢంగా ముద్రపడిపోయింది- ఇక్కడి "అమ" మాలో ఎవ్వరమూ తల్లులం కాకుండా ఎప్పడి కప్పుడు తగిన జాగ్రత్త తీసుకుం టుంది. ఎవరయినా తల్లి కాబోయే సూచన లుంటే వంపేస్తుంది- అందుకే మేమంతా తల్లులం కాకుండా జాగ్రత్త పడతాం!

"ఒకరోజు ఒక మహానుభావుడు వచ్చాడు, మా ఇంటికి! అతడికి వేశ్యని వివాహం చేసుకోవాలని ఉందిట! సంస్కరణవాది అని! అయితే ఆ వేశ్య అందంగా ఉండాలట! "అమ్మ" కోరిన డబ్బు ఇస్తానన్నాడు- "అమ్మ" మా అందరినీ చూపించి మాలో ఎవరు కావాలో ఎంచుకోమ ంది- అతడు నన్ను ఎంచుకున్నాడు- "అమ్మ"కి ఎంత కావాలో అంత ఇచ్చినట్టున్నాడు "అమ్మ"తో సహా అందరూనన్ను 'అదృష్ట వంతురాలు'-అని అభినందించారు- నాకాతంలో తెలిసిందంతా ఒకటే! "నేను కూడా ఒక పసిపాపని చేతుల్లో ఎత్తుకోవచ్చును" ఆ ఆశతోనే ఆనందంతో అతడితో వచ్చాను- అతడే నీ తండ్రి అని నేను చెప్పక్కర్లేదు- నువ్వు పుట్టేవరకు రోజులు బాగానే గడిచాయి నీకు నాలుగు నెలలు నిండి, అయిదో నెల వచ్చాక ప్రారంభమయింది అసలుకథ-ఏదో పార్టీ అంటు తీసికెళ్ళి అక్కడ అతనే నన్ను మరొకరికప్పగించ బోయాడు- మొదట ఎదురు తిరిగాను-

"ఇదేమిటి? నాకిష్టంలేదు-"

"ఇందులో నీకు కొత్తేముందే భావం! నీకు బాగా అలవాటయిన దారేగా!"

"అదంతా వద్దనుకొనేగదా, మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నది?"

"పెళ్ళి చేసుకున్నావుగనుకనే చెప్పినట్లు వినమంటున్నాను- ఓసుకన్యాదేవీ! నీ పేరు గల పురాణకాలం పతివ్రత ఏం చేసింది? మొగుడు చ్యవనుడు చెప్పినట్లు అశ్వినీ దేవతల దగ్గిరకి వెళ్లింది- ఆవిడ పుణ్యమా అని ముసల చ్యనువడు పడుచువాడయిపోయాడు- అందుచేత, పిచ్చిదానా? పతివ్రత అంటే పవిత్రంగా బతికేది అని అర్థంకాదు. పతిదేవులు చెప్పినట్లు నడుచుకొనేది అని అర్థం! అందుచేత నేను చెప్పినట్లు నడుచుకుని అపురాణ వనితల్లాగ నువ్వు పతివ్రతవయిపో! గెటప్!" ఆ మాటలు విని నిర్ఘాంతపోయాను. క్షణకాలంలో వెగటు తోచింది "ఈ మాత్రం దానికి భర్తగానువ్వు దేనికి? నేను స్వతంత్రంగా సంపాదించుకోగలను-" అనాలని పించింది- నాకళ్ళలో నువ్వు మెదిలావు- నీ భవిష్యత్తు గురించిన ఆలోచనలొచ్చాయి. "చచ్చినట్టు పతివ్రతలా" బతికెయ్యాలని ఆ క్షణంలోనే నిర్ణయించు కున్నాను- మీ నాన్న చెప్పినట్టు విన్నాను- "తర్వాత నెమ్మదిగా చాలా విషయాలు తెలిసాయి- ఆయనకి వేరే భార్యా పిల్లలు న్నారు- ఆ భార్యని "పరమ పవిత్రంగా" నిర్బంధంలో ఉంచుతున్నాడు- తన బిజినెస్ కి ఒక "కాల్ గర్ల్" కావాలి- అందుకు బదులుగా ఈ సంస్కరణ వివాహం చేసుకున్నాడు- బహుశః నాకు పిల్లలమీద ఉండే మమకారం నా మాటల్లో తెలిసి ఉంటుంది.అందుకే నువ్వు పుట్టేవరకూ ఆగి తర్వాత అసలు రంగు బయటపెట్టాడు.

"బాబూ నువ్వు ఎన్నో సార్లు నా పూజలు వ్రతాలూ, ఉపవాసాలూ చూసి ఉంటావు- అవన్నీ నీ కోసమే! నేను చేస్తున్న దానిలో పాపమేదైనా ఉంటే, అది నీకు కొట్టకూడదనీ,- ఆ పాపఫలితమంతా నేనొక్కదాన్నే అనుభవిస్తాననీ, దేవుణ్ని ప్రార్థించే దానిని- బాబూనువ్వు చదువు పూర్తి చేసుకుని, పెళ్ళి చేసుకుని, జీవితంలో స్థిరపడే వరకూ, అలా "పతివ్రత" లానే బతుకీడ్చాను-ఇప్పుడిక ఆ పాతివ్రత్యంతో అవసరం కనిపించలేదు అందుకే సంఘం ఏ మంటుందో తెలిసినా, నువ్వు ఎంత బాధపడతావో ఊహించగలిగినా, ఆ చిత్రహింస తప్పించుకుని నేను నేనుగా బతుకుదామని వచ్చేసాను. మన సమాజంలో పైకి పతివ్రతల్లా బతుకు నీడుస్తున్న ఎందరి నీడలు ఎంత భయంకరంగా ఉన్నాయో, ఎవరూహించగలరూ? ఇక నా నీడని భరించే శక్తిలేదు- మామూలు మనిషిగా బతుకుతున్నాను—క్షమించమని అడగను అర్థం చేసుకోగలిగితే అర్థంచేసుకో!

ఉంటాను,

ప్రేమతో

మీ అమ్మ

• • •

పెదవులు బిగించాడు కరుణ్! మనసులో ఆవేదన అణచుకోవాలనుకున్నప్పుడు అతడలానే బిగిస్తాడు- అదిచూసి "ఉత్తరం చదివావా?" అని అడిగింది సుకన్య.

కూచున్న చోటనుంచి లేచివచ్చి సుకన్య వళ్ళో తలపెట్టుకున్నాడు కరుణ్-

"ఈ క్షణకాలం నుంచి నీ దగ్గరనే ఉండిపోతానమ్మా? నీ కోడలు కూడా వచ్చేస్తానంది- స్వార్థంలే! నీ వంటలరుచి మర్చిపోలేక!-- నాన్న మేం లేకపోయినా, అంతగా బాధ పడరు- సరేనా?"

ఆప్యాయంగా కరుణ్ జుట్టులోనికి వేళ్ళు పోనిచ్చి అతడి తల నిమిరింది సుకన్య- అతనికలలో ఆమె కోరింది ఇదొక్కటేనే?